0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 238 విశాఖపట్నం, 06 జూలై 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ముదపాక ల్యాండ్ పూలింగ్ వ్యవహారంలో

# కలెక్టర్ మల్లికార్జునకు షాక్



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** ముదపాక ల్యాండ్ పూలింగ్ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు హైకోర్టు నుంచి షాక్ తగిలింది. కోర్టు "స్టే ఇచ్చిన భూముల్లో అడ్డగోలుగా పనులు నిర్వహిస్తున్నారంటూ కలెక్టర్ మల్లికార్జునతో సహా పన్నెండు కుంటిపై కోర్టు ధిక్కారం కేసు నమోదైన విషయం తెలిసిందే. కోర్టు పరిధిలో వున్న భూముల్లో ఏ మాత్రం పనులు నిర్వహించరాదని జిల్లా కలెక్టరు హైకోర్టు ఆదేశించింది. అంతే కాకుండా ఆ భూముల్లో జరిగిన పనులకు సంబంధించి ఫొటోలు, వీడియోలతో వారం రోజుల్లో హాజరుకావాలని హైకోర్టు కలెక్టరు ఆదేశించింది. ఇదిలా వుండగా కోర్టు పరిధిలో వున్న భూముల్లో అడ్డగోలుగా కలెక్టర్ మల్లికార్జున చేపట్టిన పనులను పరిశీలించేందుకు గతంలో హైకోర్టు కమిషన్ను కూడా ఏర్పాటు చేసింది. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు కమిషన్ గుర్తించింది. ఈ మేరకు హైకోర్టుకు నివేదికను కూడా అందించినట్లు తెలిసింది. అయినప్పటికీ కలెక్టర్ మల్లికార్జున హైకోర్టు ఆదేశాలను లెక్క చేయకుండా పోలీసులను కాపలా పెట్టి పనులను చేపట్టారు.

ఈ విషయాన్ని బాధితుల తరుపున న్యాయవాది. జ్యోతిప్రసాద్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఈ రూముల్లో జరిగిన పనులపై ఫొటోలు, వీడియోలతో సమగ్ర నివేదికను ఇవ్వాల్సిందిగా హైకోర్టు కలెక్టన్ ను ఆదేశించింది.

# నేడు ఎంపీ జీవీఎల్ జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం,(విశాఖ సమాచారమ్):** రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు జన్మదిన వేడుక లను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సుమా రు వెయ్యిమంది అభిమానుల మధ్య గురువారం ఉదయం నిర్వహిస్తున్నారు. నగరంలోని భారతీయజనతా పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తల తోపాటు ఆయనను అభిమానించే నగరంలోని వివిధ వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటు న్నారు. వచ్చిన వారందరికి అల్పాహారం తేనీరు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అభిమాన బృందంతెలియచేసింది.

### జీవీఎల్ గురించి క్లుప్తంగా..

1964 జూలై 5 వతేదీన నరసరావు పేట సమీపంలోని బల్లికురవ గ్రామంలో గుంటుపల్లి వెంకటేశ్వ రావు శ్రీమతి చౌడేశ్వరి దంపతు లకు వెంకట లక్ష్మీ నరసింహారావు జన్మించారు. ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ కలశాలలో బిఎస్సి చదివిన అనంతరం రూరల్ మేనేజిమెంట్‌లో ఉన్నత విద్య అనంతరం ఎమ్‌బిఎ లో ఉత్తీర్ణులయ్యారు. విద్యాభ్యాసం అనంతరం ఆయన నేరుగా కేంద్రం లోని బిజెపి నాయకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని జర్నలిజంలో ప్రవేశించారు. ప్రత్యేక టివి విశ్లేష కు లలో ఒకరుగా గుర్తింపు పొందారు. బిజెపి పార్టీలో మేధా విగా గుర్తింపు పొందిన ఆయనను పార్టీ

(మిగతా 2లో)

# సీనియర్ ప్యాకేజి స్టార్ హరిరామ జోగయ్య

## మంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారం):** పెన్ను పట్టుకునే శక్తి లేదు.. సరిగా మాట్లాడలేడు.. కాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద లేఖాస్త్రాలు సంధించడానికి సిద్ధమవుతుంటాడు.. అతడే సీనియర్ ప్యాకేజి స్టార్ హరిరామ జోగయ్య అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ హరిరామ జోగయ్య రాసిన లేఖపై స్పందించిన అమర్నాథ్ ఆయనకు లేఖతోనే బదులిచ్చారు. అనంతరం విశాఖలో అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ జోగయ్యకు వయసు మళ్ళింది. నలుగురికి చెప్పాల్సిన వయసులో జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ చిల్లర భాషతో ఆయన రాసిన లేఖ తీవ్ర అభ్యంతరకరంగా ఉందని అన్నారు. ఎవరో రాసిన స్క్రిప్ట్ మీద డబ్బులు తీసుకుని జోగయ్య సంతకం పెట్టినట్టుగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఎల్లో మీడియా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను మెప్పించడానికి రాసినట్టు ఉందని ఆయన విమర్శించారు. హరి రామ జోగయ్య పబ్లిసిటీ కోసమే అశ్లీల భాషలో లేఖ రాశారని, దీనికి పవన్ కళ్యాణ్



సమాధానం చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీని ముంచేసి బయటకు వచ్చిన తర్వాత చిరంజీవి మీద తప్పుడు విమర్శలు చేసిన జోగయ్య నమ్మకద్రోహి అని ఇలాంటి వ్యక్తి భూమికి భారమని అమర్నాథ్ అన్నారు.

# ఆయిల్ కంపెనీలకు ఇక మీదట లాభాలే



**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లాభాలు ఆర్జిస్తాయని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది. 1 గతేడాది ఇవి భారీ నష్టాలను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. చము 1 రు ధరలు బ్యారెలు 78.8 డాలర్లకు క్షీణించడాన్ని సానుకూలంగా ప్రస్తావించింది. దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరం నష్టాలను.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల కాలంలో వచ్చే లాభాలతో భర్తీ చేసుకోగలవని తెలిపింది. గతేడాది ఏప్రిల్ నుంచి ప్రభుత్వరంగ సంస్థలైన ఐఓసీ, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ పెట్రోల్ ధరలను ఒకే స్థాయిలో కొనసాగిస్తూ వస్తున్నాయి. అంతర్జాతీయంగా రేట్లు పెరిగినప్పటికీ, దేశీయంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సవరించకపోవడంతో అవి నష్టాల పాలయ్యాయి. చమురు ధరలు గణనీయంగా తగ్గిన తర్వాత నుంచి తిరిగి అవి లాభాలను చూస్తున్నాయి.







